భార్యను ఒప్పించి పెండ్లి చేసుకుంటానని..

యూఎస్ కల సాకారం చేస్తానన్నాడు
సహజీవనం చేసి మోసం చేశాడు
బాధితురాలు సునీత

సమావేశంలో మాట్లాడుతున్న సునీత

ఖైరతాబాద్, మార్చి 20 : భార్యను ఒప్పించి తనను సైతం పెండ్లి చేసుకుంటానని నమ్మించి సహజీవనం చేసి మోసం చేశాడని నగరానికి చెందిన బాధితురాలు సునీత వాపోయింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన తాను డబ్బులు సంపాదించి తన కాళ్లపై తాను నిలబడాలని, ఆమెరికాకు వెళ్లి స్థిరపడాలని కలలు కని హైదరాబాద్‌కు వచ్చానన్నారు. ఇక్కడే పని చేసుకుంటూ జీవిస్తున్నానన్నారు. ఓ స్నేహితుడి ద్వారా గాంధీనగర్‌కు చెందిన నితిన్‌కుమార్ కామిని పరిచయమయ్యాడని, తనను ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని వెంటపడ్డాడన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దిగిన పాత ఫొటోను చూపించి సీఎం తనకు ఎంతో దగ్గరని చెప్పాడన్నారు. తన బలహీనతలను ఆసరా చేసుకొని సహజీవనం చేద్దామని, తరువాత పెండ్లి చేసుకొని యూఎస్‌కు తీసుకెళ్తానని నమ్మబలికాడన్నారు. కాని అప్పటికే అతనికి పెండ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఆ విషయాన్ని నితిన్ కుమార్ దృష్టికి తీసుకురాగా భార్యను ఒప్పించి తనను కూడ పెండ్లి చేసుకుంటానన్నాడని తెలిపారు. పెండ్లి ప్రస్తావన తెచ్చినప్పుడల్లా దాటవేస్తూ వచ్చాడని దీంతో నిలదీయగా తనతో గొడవకు దిగాడన్నారు. దీంతో మార్చి 3న గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. కాని ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టలేదని, సదరు వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తనను మోసం చేసిన నితిన్ కుమార్‌ను శిక్షించి తనకు న్యాయం చేయాలని కోరారు.

పబ్ విషయం బయట పెడతా..

వివాహితపై ఓ వ్యక్తి బ్లాక్ మెయిల్
పోలీసుకులు ఫిర్యాదు..
కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 20 : దుబాయిలో డాన్సర్ గా పని చేశావు అన్న విషయం అందరికి చెప్పి పరువు తీస్తానని, తనతో దిగిన ఫొటోలు బయటపెడతానంటూ ఓ మహిళను బెదిరింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసముంటున్న వివాహిత (38) ఆరేళ్ల క్రితం దుబాయ్ వెళ్లింది. అక్కడ రెండేళ్ల పాటు ఒక పబ్ లో డాన్సర్ గా పని చేసింది. ఆ సమయంలో పరిచయమైన నౌషాద్ అబూబకర్ అనే వ్యక్తి కొంతకాలం స్నేహంగా ఉన్నాడు. ఆమెతో బలవంతంగా ఫొటోలు దిగి తన వద్ద ఉంచుకున్నాడు. కాగా రెండేళ్ల తర్వాత ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత కూడా ఫోన్లో వివాహితను వేధించడంతో పాటు తనతో దిగిన ఫొటోలు ఆమె భర్తకి పంపిస్తానని బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. దీంతో ఆందోళనకు గురైన వివాహిత ఓ సారి దుబాయ్ వెళ్లి అతడిని కలిసింది. తన ఫొటోలు వీడియోలు డిలీట్ చేయాలని గొడవ పెట్టుకుని వాటిని డిలీట్ చేయించింది. ఇదిలా ఉండగా ఇటీవల ఇండియాకు వచ్చిన అబూబకర్ మహిళకు ఫోన్ చేసి భర్తను పిల్లలను వదిలేసి తనతో రావాలని, ఇద్దరం పెళ్లి చేసుకుందామంటూ ఒత్తిడి చేయడం మొదలు పెట్టాడు. తన మాట వినకపోతే తనతో సన్నిహితంగా ఉన్న ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. దీంతో బాధితురాలు గురువారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితుడు నౌషాద్ అబూబకర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యంగ్ ఇండియా స్కూల్‌లో ప్రవేశాలు

డ్రా పద్ధతిలో విద్యార్థుల ఎంపిక.. అడ్మిషన్ లెటర్లు ఇచ్చిన సిపి సివి ఆనంద్

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): రాబోయే విద్యా సంవత్సరంలో యంగ్‌ఇండియాస్కూల్ ప్రవేశాల కోసం లాటరీ ఆధారిత విధానం ద్వారా విద్యార్థుల ఎంపిక ప్రక్రియను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ నిర్వహించారు. మంచిరేవుల లోని యంగ్‌ఇండియా పబ్లిక్ స్కూల్ క్యాంపస్‌లో గురువారం జరిగిన డ్రాలో వివిధ తరగతులకు సంబంధించి అడ్మిషన్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు సీపీ అడ్మిషన్ లెటర్లు అందించారు. ఈ సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే ఈ పాఠశాలలో అడ్మిషన్ల కోసం ఎక్కువ సంఖ్యలో అప్లికేషన్లు రావడంతో ఈ ప్రక్రియ చేపట్టినట్లు కమిషనర్ చెప్పారు. ప్రతీ తరగతిలో20 యూనిఫామ్ సర్వీస్ సిబ్బంది పిల్లలకు, మరో 20 సీట్లు ఇతరులకు మొత్తం 40 సీట్లు కేటాయించారు. మొదటి బ్యాచ్‌కు సంబంధించి అన్ని తరగతులకు ఏప్రిల్ మొదటివారంలో తరగతులు ప్రారంభమవుతాయని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

మద్యం మత్తులో కారు డ్రైవింగ్

కరీంనగర్ మాజీ మేయర్ కొడుకు మీద కేసు

బంజారాహిల్స్, మార్చి 20 : మద్యం మత్తులో కారు నడిపి ప్రమాదాన్ని కారణమైన ఘటనలో కరీంనగర్ మాజీ మేయర్ కుమారుడిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ మాజీ మేయర్, బీజేపీ నేత వై సునీల్ రావు కుమారుడు వై ప్రద్యుమ్న(20) అల్వాల్ సమీపంలోని సిటిజన్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. బుధవారం తెల్లవారుజామున తన స్నేహితులు యశ్వంత్ రెడ్డి , కార్తీక్ రాజ్‌లతో కలిసి శంకర్ పల్లి నుంచి జూబ్లీహిల్స్ మీదుగా కారులో వెళ్తున్నారు. ప్రద్యుమ్న కారు నడుపుతుండగా యశ్వంత్ పక్క సీట్లో కూర్చున్నాడు. అప్పటికే మద్యం సేవించిన ప్రద్యుమ్న మితిమీరిన వేగంతో కారు నడిపిస్తూ జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10 లోని హెచ్ డీ ఎఫ్‌సి బ్యాంకు సమీపంలో రాగానే అదుపు తప్పి పుట్ పాత్ ను ఢీ కొట్టింది. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకొని కారులో ఉన్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా కారు నడిపిస్తున్న ప్రద్యుమ్న మద్యం సేవించినట్లు తేలింది. మద్యం మత్తులో కారును నడిపిన ప్రద్యుమ్న తో పాటు మిగిలిన ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

తాను మరణిస్తూ..

ఖైరతాబాద్/మన్సురాబాద్, మార్చి 20: తాను మరణిస్తూ.. పలువురికి జీవనదానం చేశారు ఇందిరానగర్‌కు చెందిన బెజ్జంకి సదానందం (54). నిమ్స్ జీవన్ దాన్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు వివరాల ప్రకారం... సదానందం ఇంట్లో కిందపడి19న బ్రెయిన్ డెడ్‌కు గురయ్యారు.దీంతో జీవన్‌దాన్ కో ఆర్డినేటర్లు సదానందం శరీరం నుంచి కాలేయం, మూత్రపిండాలను సేకరించారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
కాచిగూడ శాఖ, హైదరాబాద్.
ప్రధాన కార్యాలయం: లోక్‌మంగళ్, 1501, శివాజినగర్, పూణె-5

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) (స్థిరాస్తుల కొరకు)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(2) మరియు క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత(లు) **మెసర్స్ అశోక్ ఎలక్ట్రికల్ & ఇంజినీరింగ్ వర్క్స్, భాగస్వాములు శ్రీ చంద్ర మోహన్ కొండూరు, శ్రీ బ్రహ్మ చారి పదాల మరియు శ్రీమతి దేవిక కొండూరు** వారికి **15-01-2025 తేదీనాటి డిమాండ్ నోటీసు** జారీ చేసి సదరు నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 2,32,97,332/- (రెండు కోట్ల ముప్పై రెండు లక్షల తొంబై ఏడు వేల మూడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) ప్లస్ డిఫాల్ట్ తేదీనుండి చెల్లుబాటగు రేటుపై దానిపై లెక్కించని వడ్డీతో** సహా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీతలు సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **19-03-2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు పైన తెలిపిన సదరు మొత్తం కొరకు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

బ్యాంక్‌కు తాకట్టు పెట్టబడిన మరియు బ్యాంకుచే స్వాధీనం చేసుకోబడిన ఆస్తుల వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఆస్తి వివరాలు: గోకుల్ నగర్, మల్లాపూర్ గ్రామం, GHMC కాప్రా సర్కిల్, ఉప్పల్ మండలం, మేడ్చల్ జిల్లా, తెలంగాణ-500076 వద్ద గల, బ్లాక్ నెం.13 వద్ద 1000 చ.గజాలు లేదా 836 చ.మీటర్లు విస్తీర్ణం, సర్వే నెం.96 మరియు 97, ప్లాట్ నెం.34, 35 & 38పై డోర్ నెం.3-13-142 వద్ద గల భూమి యావత్తు, భూమి మరియు భవనం సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.33, 36, 37.

ప్రదేశం: హైదరాబాద్,
తేది: 19-03-2025

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

నగరంలో భారీగా ఆబ్కారీ దాడులు

రూ. 13 లక్షల గంజాయి పట్టివేత
తొమ్మిది మంది అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్న ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ అధికారులు గురువారం నగరంలోని పలు చోట్ల దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న 9 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.13లక్షల విలువ చేసే 21కిలోల గంజాయి, 360 కిలోల నల్ల బెల్లం,50కిలోల ఆలంతో పాటు ఆటో, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆబ్కారీ ఈడీ కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం... జార్ఖాండ్‌కు చెందిన అన్సారీ అనే వ్యక్తి ఒరిస్సా నుంచి 11.6 కిలోల గంజాయిని కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్‌లో హైదరాబాద్‌కు తీసుకువచ్చాడు. అయితే లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు దిగిన అన్సారీ గంజాయిని మరో వ్యక్తికి విక్రయించేందుకు స్టేషన్ సమీపంలో ఎదురుచూస్తుండగా, అప్పటికే సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 11.6 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

కంచన్‌బాగ్‌లో....

కంచన్‌బాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్ , జమీర్ ఖాన్, మహ్మద్ సహేద్, షేక్ యాసిన్, ఫాజిల్‌లు డీఆర్‌డీఓ ప్రాంతంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 2.2కిలోల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్‌లు, ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజి రెడ్డి తెలిపారు.

ఎంజీబీఎస్ బస్‌స్టేషన్ సమీపంలో....

మధ్యప్రదేష్‌కు చెందిన వివేక్ దాహెరియా గంజాయి సరఫరా చేస్తాడు. ఈ క్రమంలోనే మధ్యప్రదేశ్ నుంచి తీసుకువచ్చిన గంజాయిని ఎంజీబీఎస్ బస్టేషన్ సమీపంలో మరో వ్యక్తికి ఇచ్చేందుకు నిరీక్షించగా సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుడిని పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

బాలానగర్‌లో....

మహారాష్ట్రకు చెందిన మణికంఠ బాలనగర్ ప్రాంతంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుడిని పట్టుకుని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 2.233 కిలోల గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

గుడంబా ముడి సరుకు...

గుడంబా తయ్యారీకి వినియోగించే నల్లబెల్లం, ఆలంను తరలిస్తున్న ఒక వ్యక్తిని ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. విజయ్ అనే వ్యక్తి నగరం నుంచి నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతానికి ఆటోలో నల్లబెల్లం, ఆలం తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు ఎల్బీనగర్ వద్ద ఆటోను తనిఖీ చేయగా 360 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల అలం బయటపడింది. నిందితుడు విజయ్‌ను అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి 360 కిలోల నల్లబెల్లం, 50 కిలోల అలంను స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మూసాపేట, మార్చి 20 : మూసాపేట వై జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట నుంచి బాలానగర్ వెళ్తున్న ద్విచక్ర వాహన దారున్ని మూసాపేట వై జంక్షన్ మలుపు వద్ద కూకట్‌పల్లి నుంచి వస్తున్న డీసీఎం వ్యాను ఢీకొట్టింది. దీంతో వాహనదారునికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. స్థానికుల సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మన్సురాబాద్‌లో కారు బీభత్సం

మద్యం మత్తులో కారు నడిపిన నిందితుడు

వనస్థలిపురం, మార్చి 20 : మద్యం మత్తులో కారును నడిపిన ఓ వ్యక్తి అర్ధరాత్రి మన్సురాబాద్‌లోని పోచమ్మ గుడి వద్ద బీభత్సం సృష్టించాడు. ఓ బైక్ ను ఢీ కొట్టి 300 మీటర్ల మేర ఆ బైకును లాక్కొని వెళ్లాడు. అంతటితో ఆగకుండా మరో మూడు కార్లను ఢీకొట్టాడు. పోలీసుల వివరాల ప్రకారం .. బుధవారం రాత్రి 12 గంటల సమయంలో ప్రభాకర్ రెడ్డి తన కారు పై మన్సురాబాద్ నుంచి ఎల్బీనగర్ వైపు వెళ్తున్నాడు. పోచమ్మ టెంపుల్ వద్దకు రాగానే కారు అదుపుతప్పి పక్క నుంచి వెళ్తున్న బైకును ఢీ కొట్టింది. ఆ బైకు కారుకు లింకు కావడంతో సుమారు 300 మీటర్ల పాటు లాక్కొని వెళ్ళింది. బైక్ నడుపుతున్న వగరు దివ్యాన్షు, ఆయన సోదరి నికిత రెడ్డిలకు గాయాలయ్యాయి. అదే సమయంలో పక్కనే ఉన్న మూడు కార్ల ను ఢీకొట్టారు. ప్రమాదం జరగగానే బైక్ పై ఉన్న ఇరువురు కింద పడిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో కారు డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా సంఘటన రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో జరగడంతో ఇటు వనస్థలిపురం పోలీసులు అటు ఎల్బీనగర్ పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని చిన్నారి..

మూసాపేట, మార్చి 20 : గేటెడ్ కమ్యూనిటీలోని అంతర్గత రోడ్డులో ఆడుకుంటున్న చిన్నారి పైనుంచి కారు వెళ్లడంతో తీవ్ర గాయాలైన చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై దీక్షిత తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీరామ్ అలేఖ్య దంపతులు వడ్డేపల్లి ఎంక్లేవ్‌లో నివాసం ఉంటున్నారు. వీరిద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. వీరికి బాబు, రెండున్నర ఏండ్ల పాప ఆద్రిత ఉన్నారు. ఈ నెల 16న ఆద్రిత తన అన్నతో కలిసి ఆడుకుంటుండగా అదే గేటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న మేక వెంకటేశ్వరరావు(52) నిర్లక్ష్యంగా కారు నడపడంతో అక్కడే ఆడుకుంటున్న అద్రిత పైనుంచి వెళ్లింది. దీంతో చిన్నారికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే తల్లిదండ్రులు స్థానిక దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. చిన్నారి తండ్రి శ్రీరామ్ ఫిర్యాదు మేరకు వెంకటేశ్వరరావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సత్యనారాయణ (ఫైల్)

మూసాపేట, మార్చి 20 : మూసాపేట వై జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జేడిమెట్లకు చెందిన ఎర్రం సత్యనారాయణ(46) హెచ్‌పి రోడ్డులోని బయోకెమికల్ కంపెనీలో హెల్పర్ గా పనిచేస్తున్నాడు. గురువారం బాలనగర్ నుంచి కూకట్‌పల్లికి బైక్ పై వెళ్తుండగా మార్గమధ్యలో వై జంక్షన్ వద్ద కూకట్‌పల్లి నుంచి అమీర్‌పేట్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ అతి వేగంగా వచ్చి వాహనదారును ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. డీసీఎం డ్రైవర్ వ్యాన్‌ను అక్కడే వదిలేసి పరారయ్యాడు. మృతుడి అన్న హనుమంత రావు ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యానులో మంటలు

గాయాలతో బయటపడ్డ డ్రైవర్

బండ్లగూడ, మార్చి 20 పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై అర్ధరాత్రి ఓ వ్యానులో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బయటకు దూకి ప్రాణలు కాపాడుకున్నారు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బుధవారం అర్ధరాత్రి శంషాబాద్ నుంచి మెహిదీపట్నం వైపు వెళ్తున్న ఓ వాహనంలో ఒకసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ వాహనాన్ని అక్కడే ఆపి కిందకి దూకాడు. ఘటనలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో అటుగా వెళ్తున్న వాహనదారులు గమనించి పోలీసులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ తో మంటలను అదుపు చేశారు. పోలీసులు డ్రైవర్‌ను స్థానిక ఆసుపత్రిలో చేర్పించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కన్వెన్షన్ దగ్ధం

తొండుపల్లిలో ఘటన.. దాదాపు రూ.7కోట్ల నష్టం

కన్వెన్షన్‌లో చెలరేగుతున్న మంటలు

శంషాబాద్ రూరల్, మార్చి 20 షార్ట్ సర్క్యూట్‌తో నిర్మాణంలో ఉన్న కన్వెన్షన్ దగ్ధమైన సంఘటన గురువారం తొండుపల్లిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మున్సిపాలిటీ తొండుపల్లి రెవెన్యూ పరిధిలోని నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఈకేఏఎం కన్వెన్షన్‌లో గురువారం వెల్డింగ్ పనులు చేస్తుండగా షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చేలరేగి పంక్షన్‌హాల్ మొత్తం వ్యాపించాయి. వెంటనే స్థానికులు భయాందోళనకుగురై ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించి మంటలను ఆర్పివేశారు. దాదాపు కన్వెన్షన్ పూర్తిగా దగ్ధమై 7 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగిన్నట్లు యాజమాన్యం వివరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ గజరావు భూపాల్

శేరిలింగంపల్లి, మార్చి 20: ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నిబంధనలు అలవాటుగా మార్చుకోవాలని సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ గజరావు భూపాల్ అన్నారు. గురువారం గచ్చిబౌలిలోని అరేటే హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వరల్డ్ హెడ్ ఇంజ్యూరీ డే అవగాహన దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వాహనదారులకు హెల్మెట్లు పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి హెల్మెట్ దరించడం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా, ప్రాణాలను కాపాడే మంచి అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అరేటే హాస్పిటల్స్ న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ రామ కృష్ణ చౌదరి, సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ రవీశ్ సుంకర, మెడికల్ డైరెక్టర్, క్రిటికల్ కేర్ హెడ్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించండి

మేడ్చల్, మార్చి20(నమస్తే తెలంగాణ):వేతనాలు చెల్లించాలని, 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు అందించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. 1600 భోజన ఏజెన్సీ కార్మికులకు 3 నెలలుగా వేతనాలు అందడం లేదని తక్షణమే అందించి వంటకు అవసరమైన గ్యాస్‌లను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈ నెల 24 ఇందిరా పార్క్ వద్ద ధర్నాను నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. కలెక్టరేట్ వద్ద ఆందోళన చేసిన వారిలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కోశాధికారి ఉన్ని కృష్ణ, ప్రేమలత తదితరులు ఉన్నారు.

గంగారాం చెరువును పరిశీలించిన హైడ్రా

చెరువులో మట్టి తరలిస్తున్న వారిపై చర్యలకు ఆదేశం

సిటీబ్యూరో, మార్చి 20, (నమస్తే తెలంగాణ): శేరిలింగంపల్లి మండలం చందానగర్‌లోని గంగారాం చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం పరిశీలించారు. ఆ చెరువులో డంపింగ్ ఎవరు చేస్తున్నారు..? డంపింగ్ చేసిన వారిపై కేసులు పెట్టారా? లేదా? తదితర వివరాలను స్థానిక ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 డిసెంబరులో డంపింగ్ చేసిన వారిపై ఇరిగేషన్ అధికారులు కేసులు పెట్టారని తాజాగా హైడ్రా డీఆర్ఎఫ్ లేక్ ప్రొటెక్షన్ గార్డులు కూడా చందానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని కమిషనర్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువుల్లో డంపింగ్ జరగకుండా చూస్తామన్నారు. ప్రతి చెరువు దగ్గర హైడ్రా లేక్ ప్రొటెక్షన్ కమిటీ గార్డులుంటారని, 24 గంటలూ తనిఖీలుంటాయని ఆయన వివరించారు. ఈ పర్యటనలో చందానగర్ కార్పొరేటర్ మంజుల, హైడ్రా అధికారులు, ప్లాట్ ఓనర్లు పాల్గొన్నారు.

పాత కక్షలతో కత్తిపోట్లు...

కుత్బుల్లాపూర్, మార్చి20: పాత కక్షలతో ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బత్తుల సాయిలు (30) గత కొన్ని సంవత్సరాల కిందట నగరానికి వలస వచ్చి చింతల్ బాపు నగర్ లో ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే ఈ వృత్తితో పాటు స్థానికంగా ఓ వ్యక్తికి చెందిన ఆవులను చూసుకుంటూ జీవనం పొందుతున్నారు. తనకు తెలిసిన మరో వ్యక్తి బత్తుల మహేష్(28) సైతం ఇద్దరు ఒకే చోట పనిచేసుకుంటూ ఉన్నారు. వీరి మధ్య గత కొన్ని రోజుల నుండి మనస్పర్థాలోచి చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం సమయంలో సాయిలు బాపునగర్ లోని ఆలయం వద్ద ఆవును చెట్టుకు కట్టేస్తుండగా మహేష్ వెనకాల నుండి వచ్చి కత్తితో దాడి చేశాడు. స్థానికులు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్సను అందించడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917.
NT-327474

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్.
NT-330718

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-329871

PLOT FOR SALE

★మంచి అవకాశం: యాదగిరిగుట్ట మండల పరిధిలో DTCP వెంచర్ నందు గజం కే. 8,999/- యాదాద్రి - మాసాయిపేట మెయిన్ రోడ్ ఫేసింగ్ వెంచర్. పదిరోజుల్లో పూర్తిగా డబ్బులు చెల్లించిన వారికి ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర: 9948047653.
NT-329226

★హైదరాబాద్ నుండి 35 కి.మీ. ప్యూచర్ సిటీ శ్రీశైలం హైవే మహేశ్వరంలో 100 చ.గజాల ప్లాట్ కేవలం 6 లక్షలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్, విప్రో సెజ్ ప్రక్కన. Cont: 8008091512.
NT-330664

WANTED

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883.
NT-329224

★ఆఫీసులో పని చేయుటకు ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్లు కావలెను. అమీర్‌పేట్ చుట్టుప్రక్కల వారికి ప్రాధాన్యత. 9490413355.
NT-331069

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

RENTAL PROPERTY

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148.
NT-330582

CHANGE OF NAME

★I, BANAPURAM BABU RAO, S/o. B.Balaiah, R/o. H.No. 3-7, Gowlidoddi, Serilingampally, Rangareddy, T.G-500 032. Since my Son's Birth, My Son's Original Name B NANI, S/o. BABU RAO, JYOTHI (Mother) (Old Name) to Change My Son's Name to BANAPURAM GOWTHAM, S/o. BANAPURAM BABU RAO, BANAPURAM JYOTHI (Mother) (New Name).
NT-329231

★I, RAMA DEVI KATTHHULA, W/o. Raji Reddy Katthula, R/o. Plot 37, Industrial Park Phase 2, Jangaon-506 167. Changed My Name as RAMADEVI KATTHULA, W/o. Raji Reddy Katthula.
NT-47430

★I, MAHEEN FATIMA, W/o. Ali Nawaz Siraj Peer Mohammed, R/o. 11-5-397/1, Red Hills, Lakdikapool, Hyderabad, has Changed My Name as MAHEEN FATIMA ALI PEER MOHAMMED vide affidavit Number R359651 for all purposes in future.
NT-1781

★I, MALATHI D, W/o. Seguru Shashi Vardhan Reddy, R/o. H.No. 8-17-239/1, Sai Ram Nagar Colony, Karmanghat, Saroornagar Mandal, Rangareddy Dist., T.S-500 079. Changed My Name as "SEGURU MALATHI REDDY".
NT-330916

LOST

★I, HAREKAMRE SUNIL RAJ, S/o. Late Karan Raj, R/o. Kargil Kaman, Jiyaguda, Karwan, TG. Lost My Original Regd. Sale Deed Document No. 1093/2010, along with link Docts. i.e., 237/2006 & 1856/2004 while traveling from My Residence to Jiyaguda. If found, pls. Cont: 9110354565.
NT-330916

★I, M.RENUKA DEVI, W/o. Late M.Vinayak Raj, R/o. H.No. 13-6-462/B/1, Plot No. 15, Bhagwandas Bagh, Tallagadda, Karwan, Asif Nagar, Hyderabad-06, has Lost Regd. Original Sale Deed Doct.No. 2898/1992, SRO: Ranga Reddy, while shifting House from Tallagadda to Bhagwandas Bagh. If anyone found, pls. Cont: 8886555520.
NT-330916

★I, MANCHIKANTI CHANDRA MOULI, S/o. Late Laxminarayana, R/o. Flat No. 406, Raghavendra Pearls Palace, Gunfoundary, Abids, Hyd. I have Lost our Original Registered Sale Deed Doc.No. 15377/2018, SRO at Quthbullapur. If found, pls. Call No. 9246355949.
NT-331071

CHANGE OF NAME & DOB

I, BALAKISTAMMA.V is Mother of Rank: L/NK, Army No: 2619070X Name: Veeraiah.V, R/o. H.No. 3-34, Appareddipalli, Ghanpur, Parvathapur, Wanaparthy, Telangana-509380. I have changed my name from BALAKISTAMMA.V to V.BALAKISHTAMMA, change my DOB from 01-07-1948 to 04-12-1953 vide affidavit sworn before Notary Syed Faquruddin of Mohabubnagar. Dated: 20-03-2025.

CHANGE OF NAME & DOB

I, VEERAMALAIAH V is father of Rank: L/NK, Army No: 2619070X Name Veeraiah.V, R/o. H.No. 3-34, Appareddipalli, Ghanpur, Parvathapur, Wanaparthy, Telangana-509380. I have changed my name from VEERAMALAIAH V to V.MALLAIAH, change my DOB from 01-07-1941 to 01-04-1948 vide affidavit sworn before Notary Syed Faquruddin of Mohabubnagar. Dated: 20-03-2025.

LOST

★I, RAMA VINOD KAVALIPATI, Address: Flat 301, Sri Sai Keerthi Residency, KTR Colony, Nizampet, Hyderabad-500 090, have Lost My Indian Passport bearing Number: T4773842, while I am travelling from Nizampet to Bachupally Road, Near Sunshine Hospital, Nizampet. If anyone found it, please Contact: 9885050800.
NT-330917

★I, BALLA HEMA SANKAR LAL, S/o. Balla Subba Rao, R/o. H.No. 5-4-1462, Plot No. 59, Phase-1, Sharada Nagar, Vanasthalipuram, Hayathnagar Mandal, R.R. Dist-500 070, T.S. I have Lost Original Sale Deed Document belongs to Smt. Peraka Rudrani, W/o. P.K.V. Subba Rao, Plot bearing No. 37 N/P, 111 Sq.Yd's, situated at Sahebnagar Kalan, Hayathnagar (M), R.R. (D), Vide Doc.No. 6146/2001, Lost at Sub-Register Office. If found, please return it at Sub-Register Office, Vanasthalipuram, Hyderabad. Please Call: 7013302956.
NT-329877

★I, BIJISH KUMAR BHADRA, S/o. Amal Krishna Bhadra, R/o. P#J-92/A, Old Allenby Lines, Yapral, Secunderabad. Lost My Original Document bearing No. 8482/2013 in Bollarum. If anyone finds it, please Contact: 9676629179.
NT-329878

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205